ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5 వరంగల్

ఆదివారం 19 మే 2024

వీసీపై ఆది నుంచి వివాదాలే..

వివరాలు : 6లో..

PUBLIC NOTICE

(TO WHOM SO-EVER IT MY CONCERN)

It is to inform the general public that my client Smt. **KHAMAR SULTANA**, W/o. Mohammed Javid Ali, Aged 62 years. Occ: Pvt Employee, R/o. H.No.4-4-109, Kumarpalli, Hanumakonda District, Purchasing the following schedule mentioned House with Open Place bearing H.No. 1-1-506 & 1-1-506/1, (presently running business under the name and style of **ATHER Electric Bike Show Room**), to an extent of 287.50 Sq .Yards, situated at 100 Feet Main Road leads to Hyderabad, opp: NIT(New), REC(old), Waddepally Village, Hanamkonda Mandal, Hanumakonda District from its absolute owner and possessor, **Sri. CHADA SRIDEVI**, W/o, Chada Hemanth Kumar, R/o, H.No. 1-1-1090, Near Ananda Nilayam Apartments, Siddartha Nagar, Kazipet Mandal, Hanumakonda dist, under Regd. Sale Deed Doc.No. **2595/15**, Dt. 16-04-2015, in which Teen Shed with One Room vide H.No. 1-1-506 & 1-1-506/1. The aforesaid document's link document bearing Doc.No. 10087/2007, in the respect if any person having any valid objection shall approach in person with documentary evidence within Ten(10) days to the above said purchaser (cell: 9182339317) or to the under signed office failing which my client deemed that no Claims and Objections from anybody.

SCHEDULE OF PROPERTY

House with Open Place bearing **H.No. 1-1-506 & 1-1-506/1**, (presently running business under the name and style of **ATHER Electric Bike Show Room**), to an extent of 287.50 Sq .Yards, situated at 100 Feet Main Road leads to Hyderabad, opp: NIT(New), REC(old), Waddepally Village, Hanamkonda Mandal, Hanumakonda District is bounded as follows: **East:** House of K.Aruna, **West:** House of P. Janardhan Reddy & P. Vimala Devi, **North:** House of C. Jayasree, **South:** 100 Feet Road (Hanamkonda-Hyderabad)

Date: 17-05-2024

Sd/- **(CH.AGA REDDY)**
Advocate-Notary
Nakkalagutta, Beside Andhra Bank, Hanamkonda, Warangal, Cell: 9490380382, Client Cell No: 9948432986, 9182339317

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ప్రాంతీయ కార్యాలయం : ఎన్‌జీజీఓస్ కాలనీ, రోడ్, పాత బస్‌డిపో సమీపమున, రాంనగర్, హనుమకొండ-506001

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.54 ఆఫ్ 2002) క్రింద బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తుల అమ్మకం. బ్యాంక్ బకాయిలు క్రింద దిగువ వివరించిన విధంగా వడ్డీ మరియు వ్యయాలు చెల్లించుటలో విఫలమైన వీరిదు బకాయిలు వసూలు కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికన దానిని విక్రయించు హక్కుతో పాటు దిగువ రుణ ఖాతాలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా దిగువ ఆస్తిని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు సదరు ఆస్తి/లు అమ్మకం ద్వారా బ్యాంక్ బకాయిలు వసూలు కొరకు ప్రతిపాదిస్తున్నారు. వెబ్‌పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi) వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును.

హన్మకొండ శాఖ

క్ర. సం.	రుణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేరు మరియు చిరునామా	స్వాధీనతా విధానం & స్థిరాస్తుల వివరణ	బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	బయానా దాఖలు చివరి తేది & సమయం	ఇ-వేలం తేది మరియు సమయం
1	శ్రీ అనిశెట్టి వేణు(రుణగ్రహీత), తండ్రి కృష్ణయ్య, ఇ.నం.19-5-141/2, రంగసాయిపేట్, రాములువారి వీధి, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506005.	శ్రీ అనిశెట్టి వేణు పేరునగల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల యొక్క ప్రతీ అంతస్తులో 578.50 చ.గల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 625 చ.గల మొత్తం ప్లాట్ ఏరియాతో వరంగల్, రంగసాయిపేట్, సాగర వీధి వద్ద గల ఇ.నం.19-5-141/2 గల నివాసిత భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ రోడ్, దక్షిణం: ఇతరుల ఇల్లు, తూర్పు: కృష్ణమూర్తి మరియు సోదరుల ఖాళీ ప్రదేశం, పశ్చిమం: పైడి పార్టీ ఇ.నం.19-5-141 & 141/1.(లాంఛన ప్రాయ స్వాధీనం)	30.04.2024 నాటికి రూ. 3,85,562/- + తదుపరి వడ్డీ కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 70,94,950/- బయానా: రూ. 7,09,495/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల అటో విస్తరణతో	09-06-2024 సా. 4.00 గం.ల వరకు	11-06-2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
2	1) శ్రీ వక్కల యాదగిరి (రుణగ్రహీత), తండ్రి కొమరయ్య, డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 2) శ్రీమతి వక్కల భాగ్యమ్మ (తనఖాదారు/హామీదారు) భర్త శ్రీ వక్కల యాదగిరి డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 3) శ్రీ వక్కల చిరంజీవి (హామీదారు), తండ్రి వక్కల యాదగిరి, డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310, టీఎస్ 503203.	శ్రీమతి వక్కల భాగ్యమ్మ, భర్త వక్కల యాదగిరి పేరునగల మొత్తం 1210 చ.గల విస్తీర్ణ భూమి, తెలంగాణ - 506310, వరంగల్ జిల్లా, సంగం మండలం, షాపూర్ గ్రామం, ఇ.నం.3-7 గల నివాసిత భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ కె లచ్చిరెడ్డి ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: గావిచెర్ల నుండి నెక్కొండ రోడ్డు, తూర్పు: వల్లాల బుచ్చయ్య భూమి, పశ్చిమం: దాత భూమి. SARFAESI చట్టం సెక్షన్14 క్రింద వారెంట్ అందుబాటులో ఉంది: CRL M.P.No.33 OF 2024	04.10.2023 నాటికి రూ. 33,87,769/- + తదుపరి వడ్డీ కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 44,93,000/- బయానా: రూ. 4,49,300/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల అటో విస్తరణతో	09-06-2024 సా. 4.00 గం.ల వరకు	11-06-2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
3	1) మెసర్స్ సుముఖ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత), ప్రస్తుతం దీని ప్రాతినిధ్యం వహించు యాజమాని శ్రీమతి పోల రమాదేవి, డి.నం. 15-10-232/2, పోతన నగర్, రామన్నపేట, వరంగల్ సిటీ ఓజిల్లా, తెలంగాణ రాష్ట్రం-506002. 2. శ్రీమతి పోల రమాదేవి (రుణగ్రహీత/తనఖాదారు), భర్త.కృష్ణమూర్తి, డి.నం. 2-12-278/2, విజయ 2వ గేటు ఎదురుగా, విద్యారణ్యపురి, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506001. 3. శ్రీ పోల కృష్ణ మూర్తి (హామీదారు), తండ్రి రాంచందర్, ఇ.నం. 2-12-278/2, విజయ 2వ గేటు ఎదురుగా, విద్యారణ్యపురి, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506001.	శ్రీమతి పోల రమాదేవి భర్త.కృష్ణమూర్తి, పేరునగల ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (అర్బన్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా పరుధులలో గల గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ దాని పరుధులలో వరంగల్ అర్బన్ జిల్లా, ధర్మసాగర్ మండలం, రాంపూర్ గ్రామం వద్ద గల స.నం.596లో 480 చ.గ.లు.ఖాళీ విస్తీర్ణం భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : అమృతయ్యకు చెందిన వ్యవసాయ భూమి మరియు 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం : శ్రీ పోల కృష్ణమూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, తూర్పు : శ్రీ పోల కృష్ణమూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, పశ్చిమం : శ్రీ పోల కృష్ణ మూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, (లాంఛన ప్రాయ స్వాధీనం)	30.04.2024 నాటికి రూ. 5,98,167/- + తదుపరి వడ్డీ వద్ద కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 41,04,000/- బయానా: రూ. 4,10,400/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల అటో విస్తరణతో	23.06.2024 సా. 4.00 గం.ల వరకు	25.06.2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
4	1) మెసర్స్ నర్సింహా పౌల్ట్రీ ఫామ్ మరియు ఫీడ్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దీని యజమాని: రావుల నరసయ్య, డోర్ నం.1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 2) శ్రీ రావుల నరసయ్య (రుణగ్రహీత/తనఖాదారు), తండ్రి రాములు, నివాసం1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 3) శ్రీమతి రావుల సుగుణమ్మ (హామీదారు/ తనఖాదారు), భర్త రావుల నరసయ్య, నివాసం 1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 4) శ్రీ రావుల రామకృష్ణ (హామీదారు), తండ్రి రావుల నరసయ్య, నివాసం1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 5) శ్రీ జినుకల నమ్మయ్య (హామీదారు/ తనఖాదారు), తండ్రి మల్లయ్య, నివాసం 5-38, లక్ష్మిపల్లి, రామవరం గ్రామం, నరసంపేట మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506331	తెలంగాణ రాష్ట్రం యొక్క వరంగల్ జిల్లా, పిన్‌కోడ్ :506310 సంగెం మండలం, గవిచెర్ల గ్రామం వద్దగల 1071 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 194 చ.గ.ల భూమి మొత్తం గల ఇ.నం.1-156 తో కూడిన ఎమ్‌టి రూఫ్ నివాసిత భవనం యావత్తు. (తనఖాదారు-శ్రీమతి రావుల సుగుణమ్మ, భర్త రావుల నర్సయ్య), సరిహద్దులు ఉత్తరం: శ్రీ రావుల నర్సయ్య ఇల్లు, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, తూర్పు: శ్రీ రావుల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: శ్రీ రావుల రామచంద్రు ఇల్లు. SARFAESI చట్టంలోని సెక్షన్14 క్రింద వారెంట్ అందుబాటులో ఉంది: CRL. M.P.No.31 OF 2024	08.01.2024 నాటికి రూ. 48,33,726/- + తదుపరి వడ్డీ మరియు కాంట్రాక్చువల్ రేటు వంతున ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 11,84,650/- బయానా: రూ. 1,18,465/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల అటో విస్తరణతో	23.06.2024 సా. 4.00 గం.ల వరకు	25.06.2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య

ఖాతా వివరాలు : ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఖాతా పేరు : SARFAESI సేల్ పార్కింగ్ అకౌంట్, ఖాతా నం. 01730113035001, IFSC కోడ్: IOBA0000173. కాగోరు టెండరుదారులు అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఆఫీసు పని వేళలలో సంప్ర. ఫోన్ : 0870-2577083, మొబైల్ నం. 9340503248

* చట్టబద్ధమైన బకాయిల కంటే బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత కలదు & స్థానిక సెల్ఫ్ గవర్నమెంట్ యొక్క బకాయి మొత్తాలు రూ. లేవు. (ఆస్తి పన్ను, నీటి కుళాయిలు, విద్యుత్ బిల్లులు మొదలైనవి) నియమాలు మరియు నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auction/home/ibapi (సర్వీసు ప్రొవైడర్ యొక్క ఇ-వేలం వెబ్ పోర్టల్) బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ M/s. MSTC Ltd. 225-c, A.J.C. బోసురోడ్, కలకత్తా-700020. సంప్రదించు నం. 033-22901004, https://www.ibapi.in; https://www.mstcecommerce.com/auction/home/ibapi

ప్రదేశము : వరంగల్, తేది : 17.05.2024 సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



రూ.10లక్షల కోట్లతో వరంగల్ అభివృద్ధి

- రైల్వే వ్యాగన్ కోచ్, మెగాటెక్స్‌టైల్, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు
- రామప్పకు యునెస్కో గుర్తింపు
- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

- 7లో..



ప్రజా గొంతుకనై పోరాడుతా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి
- మడికొండలో ఎన్నికల సన్నాహక సమావేశం

వివరాలు : 7లో..



ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పరకాల వాసి

తెలంగాణ రాష్ట్ర కీర్తిని నలు దిశలా చాటిన చిరంజీవి



ఎవరెస్ట్ శిఖరంపై చిరంజీవి


పరకాల, మే 18: పరకాల పట్టణానికి చెందిన ఏకు చిరంజీవి ఎవరెస్ట్ శిఖరాన్ని శుక్రవారం అధిరోహించారు. ఈ నెల 9న నేపాల్ దేశంలో అడుగుపెట్టి కాలినడకన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ 8 రోజులు శ్రమించి ఈ నెల 17న ఉదయం 11.55 నిమిషాలకు ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ బేస్ క్యాంపును చేరుకున్నారు. ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఎవరెస్ట్ శిఖరం బేస్‌క్యాంప్ మీద సముద్రమట్టం 17వేల 598 అడుగులు (5వేల 364 మీటర్లు) ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా భరతమాత చిత్రపటంతోపాటు జాతీయజెండాను రెపరెపలాడించాడు. అదే విధంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్, భగత్‌సింగ్‌ల చిత్రపటాలను సైతం ఆవిష్కరించి దేశ ఔన్నత్యాన్ని చాటారు. కాలినడక 130 కిలోమీటర్లు, 14 రోజులపాటు సాగిన ఈ సాహస ప్రయాణాన్ని కొనసాగించి దేశానికి తిరిగి రాబోతున్నారు. ఇంతకుముందు 2022లో దేశంలోని ఉత్తరాఖండ్, కేదార్ కంఠపర్వతం మీద 13500 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించి నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు చేసిన ఘనత చిరంజీవికి ఉంది. ఈ సందర్భంగా చిరంజీవిని పలువురు అభినందించారు.















ఆది నుంచి వివాదాలే..

కేయూ వీసీ రమేష్‌పై అవినీతి, అక్రమాల ఆరోపణలు

'ఆంధ్రజ్యోతి' కథనాలు, అకుట్ ఫిర్యాదుతో ప్రభుత్వం చర్యలు

యూనివర్సిటీ చరిత్రలోనే మొదటిసారిగా వీసీపై విజిలెన్స్ విచారణ



వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఉపకులపతిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టడం మొదటిసారి కావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు వీసీల నియామకం చేపడుతున్న క్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జూన్ 2021లో వీసీగా పదవి చేపట్టిన నాటి నుంచి ప్రొఫెసర్ రమేష్ వివాదాల సుడిగుండంలో చిక్కుకునే ఉన్నారు. అప్పట్లో ఆయన నియామకమే చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా అడ్డదారుల్లో అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతో వీసీ పదవి పొందారని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రమేయంతోనే రమేష్ కేయూ వీసీ అయ్యారని వర్సిటీలో ప్రచారం జోరుగానే సాగింది. ఇక కేయూలో భూముల అన్యాక్రాంతం, అధ్యాపకుల నియామకం, పీహెచ్‌డీ ప్రవేశాల్లో జరిగిన పలు అవకతవకలపై 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురితం, అకుట్, తదితర అధ్యాపక సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో శనివారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం వీసీ రమేష్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

వివాదాల సుడిగుండలోనే..

కేయూ వీసీగా ప్రొఫెసర్ టి.రమేష్ నియామకమైన నాటి నుంచి వివాదాల సుడిగుండలోనే చిక్కుకునే ఉన్నారు. ఆయన నియామకం మొదలుకొని పెన్షన్ ఫైల్ వరకు అన్నీ అవినీతి, అక్రమాల ఆరోపణలతోనే విమర్శలను ఎదుర్కొంటూ వస్తున్నారు. అక్రమంగా పదోన్నతి పొంది వీసీగా నియామకమైనట్లు వర్సిటీవర్గాలు ఆయన నియామకాన్నే వ్యతిరేకించాయి. జూన్ 2021న అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతోనే వీసీగా నియమితులయ్యారని వర్సిటీ వర్గాలు మొదటి నుంచి ఆక్షేపిస్తూనే ఉన్నాయి. అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దగ్గరైన రమేష్. ఆయన పైరవీతోనే వీసీ అయ్యారని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తాయి.

అవినీతి, అక్రమాల ఆరోపణలు

వీసీ రమేష్‌పై అకుట్‌తో పాటు పలు అధ్యాప సంఘాలు తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేస్తూనే వచ్చాయి. ఆయన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా పలుమార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా 16మంది రిటైర్డ్ అధ్యాపకులను అడ్జంట్ ఫ్యాకల్టీగా నియమించి రూ.8లక్షలు ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసినట్లు ఆరోపణలున్నాయి. కేయూ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు కొమ్ముకాసినట్లు విమర్శలున్నాయి. పాలకమండలి లేకుండానే అక్రమ ప్రమోషన్లకు పాల్పడ్డారని, పీహెచ్‌డీ ప్రవేశాల్లో సైతం వీసీ రమేష్ అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి. వీసీగా తన అనర్హత కేసును వాదించేందుకు సంబంధలేని అడ్వకేట్‌కు లక్షల రూపాయలు ఇచ్చారని, యూనివర్సిటీలో స్టాండింగ్ కౌన్సిల్ ఉండగా అదనంగా మరో న్యాయవాదితో వకాలత్ చేయించి అదనంగా రూ.5లక్షలు చెల్లించన విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ అక్రమ బదిలీలు, ప్రమోషన్లకు, పాలక పదవులు కట్టబెట్టి అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలున్నాయి.

గత ప్రభుత్వ పార్టీకి అనుకూలం

వీసీ రమేష్ గత పాలక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా ఉంటూ ఆ పార్టీ పెద్దలు చెప్పిన పనులు చక్కబెట్టినట్లు సైతం విమర్శలు వెల్లువెత్తాయి. కేటీఆర్ చెప్పారని ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు దగ్గరి బంధువైన ఖమ్మం పీజీ కళాశాలలో పనిచేస్తున్న రజిత అనే మహిళా లెక్చరర్‌ను హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలకు బదిలీ చేశారనే విమర్శలున్నాయి. గత ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే వర్సిటీ పాలన కొనసాగించినట్లు అధ్యాపక సంఘాలు బాహాటంగానే విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వంలో వీసీ రమేష్‌పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనంగా అధ్యాపకవర్గాలు చెప్పుకుంటున్నాయి.

ఆంధ్రజ్యోతి కథనాలు, అకుట్ ఫిర్యాదుతో..

కేయూ వీసీ రమేష్ అవినీతి, అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలతో పాటు అకుట్, ఇతర అధ్యాపక సంఘాల ఫిర్యాదుతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఆంధ్రజ్యోతిలో మార్చి 23న 'అక్రమాలకు కేరాఫ్ కేరాఫ్ కేయూ', ఏప్రిల్ 6న 'కేయూ కబ్జాలపై చర్యలేవి', మే 17న(శుక్రవారం) ప్రచురితమైన 'కేయూ ప్రక్షాళన జరిగేనా' తదితర కథనాల నేపథ్యంలో ప్రభుత్వం ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించింది. అలాగే వర్సిటీలోని అకుట్‌తో పాటు వివిధ అధ్యాపక సంఘాలు వీసీ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేయడంతో స్పందించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. వీసీపై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాల్సిందిగా వెంకటేశం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలా వుండగా, ఈ నెల 21న ఆయన పదవీకాలం ముగియనుండడం.. అంతలోనే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. వర్సిటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

విచారణను స్వాగతిస్తున్నా.. : వీసీ

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా తనపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిని విజిలెన్స్ విచారణను స్వాగతిస్తున్నట్లు వీసీ ప్రొఫెసర్ టి. రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీసీగా మూడేళ్ల పదవీకాలంలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఇక్కడే విద్యనభ్యసించి 30 ఏళ్లకు పైగా పనిచేశానని పేర్కొన్నారు. వీసీగా ప్రతికూల పరిస్థితులను అధిగమించి వర్సిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. తన కృషి ఫలితంగానే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చిందని తెలిపారు. జాతీయ స్థాయిలో వర్సిటీ హోదా, ప్రతిష్టను పెంపొందించినట్లు పేర్కొన్నారు. తన హయాంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను నిర్వహించామని తెలిపారు. సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు, అందాల్సిన సదుపాయాలు అందించానని పేర్కొన్నారు. యూనివర్సిటీ చరిత్రలోనే మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 507 మంది దినసరి, తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు 4 నుంచి 5 రెట్లు పెంచామని తెలిపారు. వర్సిటీలో అధ్యాపకులు కొరత ఉన్నప్పటికీ 300 మందికిపైగా నిబంధనల మేరకు పీహెచ్‌డీలో ప్రవేశాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో తనపై కొందరు ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం విచారణ కమిటీని నియమించి విచారణ చేపట్టగా పీహెచ్‌డీ ప్రవేశాలు నిబంధనల మేరకే పారదర్శకంగా జరిగాయని నివేదిక ప్రభుత్వానికి అందించిందని తెలిపారు. తన కాలంలో ఒక్క పర్మినెంట్ రిక్రూట్‌మెంట్ జరగలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీకి సంబంధించి ఒక్క గుంట భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగానని తెలిపారు. దొడ్డిదారిలో ప్రమోషన్లు పొందాలని, వర్సిటీ అభివృద్ధిని ఓర్వలేక, వర్సిటీ ప్రతిష్టను దిగజార్చే వ్యక్తులు, అక్రమంగా అడ్మిషన్లు కావాలని గగ్గోలు పెట్టిన వారు చేసిన ఫిర్యాదు మీద ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టడాన్ని తాను హర్షిస్తూ స్వాగతిస్తున్నానని వీసీ పేర్కొన్నారు.

రూ.10లక్షల కోట్లతో వరంగల్ అభివృద్ధి

- రైల్వే వ్యాగన్ కోచ్, మెగాటెక్స్‌టైల్, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు
- రామప్పకు యునెస్కో గుర్తింపు
- రూ.500కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మాణం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హనుమకొండ టౌన్, మే18: వరంగల్ నుంచి బీజేపీ ఎంపీల ప్రాతినిధ్యం లేకున్నప్పటికీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వరంగల్ ఉమ్మడి జిల్లాకు రూ.10 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హంటర్‌రోడ్డులో శనివారం జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జరిగిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం, ఉమ్మడి జిల్లాలోని బీజేపీ మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశాల్లో వేర్వేరుగా కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి రాకముందు 2,500 కిలోమీటర్ల మేరకే జాతీయ రహదారులుంటే.. ఈ 9 యేళ్లలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న దేశాన్ని.. మోదీ ప్రపంచంలోనే 5వ ఆర్థిక శక్తి మార్చాడని గుర్తు చేశారు. రామగుండంలో థర్మల్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి విద్యుత్‌శక్తిని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటిగా రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి మోదీ కృషి చేశారన్నారు. వేయిస్తంభాల గుడి కల్యాణ మండప పనులను పునరుద్ధరించామన్నారు. దేశంలో 7 మెగా టెక్స్‌టైల్స్ ఉంటే.. ప్రధాని మోదీని ఒప్పించి అందులో ఒకటి వరంగల్‌కు తీసుకు వచ్చామన్నారు. రైల్వే వ్యాగన్‌నుకు శంకుస్థాపన చేసుకొని పనులను వేగవంతంగా చేసుకుంటు న్నామన్నారు. మెనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ధర్మం కోసం, గౌరవం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని, మోదీ ద్వారా దేశానికి గౌరవం దక్కిందన్నారు. మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 270, రెండోసారి 307 సీట్లు వచ్చాయని, మూడోసారి 400 సీట్లలో బీజేపీ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానిగా మళ్లీ మోదీ బాధ్యతలు చేపట్టబోతున్నాడని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ నమ్మిన ప్రజలను మోసం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కడియం, దానం నాగేందర్‌లను నమ్మి ప్రజలు గెలిపిస్తే సిగ్గులేకుండా ఆ పార్టీ రాజీనామా చేయకుండానే అధికార పార్టీలోకి చేరారని మండిపడ్డారు. దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి తేల్చుకోవాలన్నారు. బీజేపీలో 8మంది ఎమ్మెల్యేలున్నారని, వారంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం కొట్లాడుతారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లెక్క నమ్మిన ప్రజలను మోసం చేయరని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటేనని, రెండు వేర్వేరు కాదన్న విషయం ప్రజలు గమనించాల న్నారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో కి వస్తున్నారని రేవంత్‌రెడ్డి అంటున్నాడని గుర్తుచేశారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా పబ్బం గడుపుతోందని విమర్శించారు. తెలంగాణ సాధనలో సుష్మాస్వరాజ్, ఎల్‌కే అద్వానీ ఆధ్వర్యంలో బీజేపీ ఉద్యమించిన విషయం, జేఏసీతో కలిసి పనిచేసిన విషయం ఉద్యోగులు, మేధావులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించే బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కిషన్ రెడ్డి కోరారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 12 సీట్లు బీజేపీ గెలవబోతోందని, అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీని గెలిపించి విద్యావంతులు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు జనార్దన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఎంపీ అభ్యర్థులు అరూరి రమేశ్, అజ్మీరా సీతారాంనాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మార్తినేని ధర్మారావు, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేగా పోటీచేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నేను ప్రశ్నించే గొంతుకను..

- మేధావులనే శాసనమండలికి పంపాలి..
- బీజేపీ నన్ను రాజకీయంగా హత్య చేస్తే.. కేసీఆర్ ఆదరించారు..
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు కావడంలేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి

వడ్డెపల్లి, మే 18: ప్రజా, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై నిత్యం పోరాడి ప్రశ్నించే గొంతుకను అవుతానని వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన మాట్లాడారు. మేధావులు, విద్యావంతులు తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపించాలని కోరారు. మోసగాళ్లు, బ్రోకర్లకు అవకాశం ఇస్తే గోసపడక తప్పదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ తనను రాజకీయంగా హత్య చేసి నడిబజారులో పడేస్తే కేసీఆర్ చేరదీసి గుండెల్లో పెట్టుకున్నారని రాకేష్‌రెడ్డి ఆవేదనతో చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు కావడం లేదని ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వచ్చే వేతనంతో పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని రాకేష్‌రెడ్డి తెలిపారు. మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ ఏర్పాటుతో పాటు ఉద్యోగుల పీఆర్సీ సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు. వరంగల్‌లో వరదలొస్తే వందలాది మందికి ఆహార ప్యాకెట్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో రెడ్‌జోన్‌లలో తిరిగి ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 34 శాసనసభ నియోజకవర్గాల్లో 32మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారని, కేవలం బీఆర్ఎస్‌కు చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారని రాకేష్‌రెడ్డి చెప్పారు. బలమైన ప్రతిపక్షం బలమైన నాయకుడిని మండలికి పంపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. జీవో నంబర్ 46 రద్దు చేస్తామని చెప్పినా.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత రేవంత్‌రెడ్డి ఐదు నెలలు గడిచినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత జీవో నంబర్ 46 రద్దు కోసం ప్రజలతో కలిసి పోరాడు తానని చెప్పారు. తనను ఆదరించి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాకేష్‌రెడ్డి కోరారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు బీఆర్ లెనిన్, గాడిపెల్లి మధు, మస్కపురి సుధాకర్‌తో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకనై పోరాడుతా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి
- మడికొండలో ఎన్నికల సన్నాహక సమావేశం



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మడికొండ, మే 18: తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షన జరిగిన ఎమ్మెల్సీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో రాకేశ్‌రెడ్డి మాట్లాడారు. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని, వరంగల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని విదేశాల్లో ఉన్నతమైన ఉద్యోగం వదిలి వరంగల్‌కు వచ్చానన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు వారికి పట్టం కట్టారన్నారు. జాబ్ క్యాలెండర్ హామీ మీద ఇప్పటివరకు ఒక్క ప్రకటన లేదని, నాలుడు వేల నిరుద్యోగుల భృతి మీద చర్చ లేదన్నారు. మెగా డీఎస్సీ మీద ఒక్క మాటలేదని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని గెలిపిస్తే ప్రజాపక్షమై, ప్రజా గళమై, ప్రజాగొంతుకై మండలిలో పోరాడే వ్యక్తిని పంపినట్లవుతుందని తెలిపారు. విద్యావంతులు, నిరుద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల తనకు సంపూర్ణమైన అవగాహన ఉందని, వారి సమస్యల పై పోరాటం సాగించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన మాయ మాటలతో, ప్రతీ రోజూ పార్టీలు మారుతూ, బెదిరిస్తూ బ్రోకరిజం చేసే తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నీతి, నిజాయితీతో పేదలకు సేవ చేయాలని వచ్చిన రాకేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి చట్ట సభకు పంపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సుధీర్‌కుమార్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల నిధుల దుర్వినియోగం

- కొందరు అధికారుల నిర్వాకం
- ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు
- విచారణకు కలెక్టర్‌కు సీఈవో ఆదేశం

హనుమకొండ, మే 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొందరు అధికారులు నిధులు వినియోగంలో చేతివాటం ప్రదర్శించినట్టు తెలుస్తోంది. సుమారు రూ.80లక్షల నుంచి రూ.90లక్షల మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతాయుతమైన పౌరుడి పేరుతో ఒక అజ్ఞాత వ్యక్తి ఈ విషయమైన ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేశాడు. సీఈవో ఈ విషయమై విచారణ జరపాల్సిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కోరారు. వివరాల్లోకి వెళితే..

కిందటేడు నవంబరులో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం అన్ని జిల్లా కలెక్టరేట్లకు అందుబాటులో ఉంచింది. ఇదే అవకాశంగా తీసుకొని కొందరు అధికారులు నిధుల వినియోగంలో చేతివాటం ప్రదర్శించినట్టు ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాడు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో కీలక హోదాలో ఉన్న ఒక అధికారి, ఒక డిప్యూటీ తహసీల్దార్ దొంగ బిల్లులు పెట్టి సుమారు రూ.80 నుంచి రూ.90లక్షల వరకు దుర్వినియోగం చేశారని, కలెక్టర్‌ను తప్పుదోవపట్టించారని అందులో పేర్కొన్నాడు. మరో డిప్యూటీ తహసీల్దార్ పరకాల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి పెద్దఎత్తున నిధులను దుర్వినయోగానికి పాల్పడ్డాడని, ఇట్లా అడ్డంగా సంపాదించిన నిధులతో ఇటీవలే విలాసవంతమైన కియా కార్‌ను కొనుగోలు చేశాడని, అంతే కాకుండా లోక్‌సభ ఎన్నికల్లో కూడా నిధుల దుర్వినియోగానికి ఎత్తుగడ వేశాడని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు నాటికి హనుమకొండ కలెక్టర్‌లో పని చేసిన పూర్వ ఆర్డీవోకు అత్యంత సన్నిహితులైన మరో ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు కూడా తప్పుడు బిల్లులు సమర్పించి పెద్ద మొత్తంలో నిధులు స్వాహా చేశారని కూడా ఆరోపించారు. ఈ నలుగురు ఉద్యోగులు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ నాయకులకు పూర్తిగా సహాయ, సహకారాలు అందించి తద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించారని కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆయన కోరారు. తన దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఫిర్యాదుపై సీఈవో వికాస్‌రాజ్ సానుకూలంగా స్పందించారు. దీనిపై విచారణ జరపాల్సిందిగా కోరుతూ హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను ఆదేశించారు. కలెక్టర్ దీనిపై అంతర్గతంగా విచారణ జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై కలెక్టర్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా ఫిర్యాదు అందగానే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.



ర్యాంకులు సాధించిన ఎస్సార్ విద్యార్థులు

ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్సార్ ప్రభంజనం

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి అన్నారు. ఎంపీసీ విభాగంలో కొంతం మణితేజ రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించగా దొంతుల మనీష్ 24, టి. తేజస్వీ 161, ముంకాల గణేష్ 199, కె. శ్రీరామ్‌రెడ్డి 291, చల్ల హర్షిత 334, ఆర్. దీపాన్షరెడ్డి 412, కె.వర్షిణి 494, ఎస్.రాహుల్ 546, జి.రాజీవ్ 552, అబుతల్హా 554 ర్యాంకు సాధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను వినూత్నమైన పద్ధతుల్లో బోధించడం వల్లనే నిరంతరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని వరదారెడ్డి అన్నారు. 50 యేళ్లుగా పటిష్టమైన ప్రణాళికతో హైస్కూల్, జూనియర్ కళాశాలలు, ఎప్‌సెట్, ఐఐటీ, నీట్‌లలో బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఎస్సార్ విద్యార్థులు ఎప్పటికప్పుడు ఫలితాల్లో ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పుతున్నారన్నారు. డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్‌రెడ్డితో కలిసి విద్యార్థులను అభినందించారు.

శివాని విద్యార్థుల విజయదుందుభి



ర్యాంకులు సాధించిన శివాని విద్యార్థులు



వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: ఎప్‌సెట్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. శనివారం ప్రకటించిన ఫలితాల్లో శివాని కళాశాల విద్యార్థులు చరిత్ర తిరగరాస్తూ మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. గుర్రం వర్షిత 3854 ర్యాంకు, చీమకుర్తి సాధ్విక 4036, వోడపెల్లి అస్మిత 5731, కుసుమ శ్రీజ 6316, దాసరి స్వేత 8917, తిప్పారపు గణేష్ 9080, అరికిల్ల నిస్సి 9732, రాయబోయిన తిరుపతి 9813, వడ్డె రిషితప్రియ 10668 ర్యాంకు సాధించారన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు సైతం ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ టి.స్వామి పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేశ్, ఏ.మురళీధర్, వి.సురేశ్, ఎస్.సంతోష్‌రెడ్డి అభినందించారు.

ఎంసెట్‌లో షైన్ విజయకేతనం



ర్యాంకులు సాధించిన షైన్ విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: ఎంసెట్ - 2024 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 466, 1370 ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. మెడికల్ కేటగిరిలో టి.హేమప్రియ 466, ఎండి.సోహెల్ 732, ఆర్.వైష్ణవి 7645, ఆర్.ధనస్మిత 8525 సాధించగా, ఇంజనీరింగ్ కేటగిరిలో వి.సరయురెడ్డి 1370 ర్యాంకు, సిమి రిజ 1385 ర్యాంకు, బి.రుణ్ 3154, సిహెచ్. చరణ్‌తేజ 6371, పి.జయంత్ 9103 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు మెడికల్ కేటగిరిలో 22 మంది విద్యార్థులు 15వేల లోపు మార్కులు, ఇంజనీరింగ్ కేటగిరిలో 36 మంది 15వేలలోపు మార్కులు సాధించారని ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, మోటివేషన్‌తో మాములు విద్యార్థులను కూడా తీర్చదిద్దుతామన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగుల రమ, మూగుల రమేశ్, మారబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్‌గౌడ్, ప్రవళిక, అధ్యాపక బృందం అభినందించింది.

భద్రకాళి దేవికి వసంతోత్సవం



వరంగల్ కల్చరల్, మే 18: నగరంలోని భద్రకాళి దేవస్థానంలో శనివారం (తొమ్మిదో రోజు) భద్రకాళి అమ్మవారికి వసంతోత్సవం పూజలు కన్నుల పండువగా జరిగాయి. ప్రధానార్చకులు భద్రకాళి శేషు వసంతోత్సవం పూజలు నిర్వహించారు. తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం ఉభయ దాతలుగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కుల పెద్దలు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం సర్వభూపాల వాహనంపై ఉత్సవమూర్తి ఊరేగారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నకిరేకంటి మోహన్‌గౌడ్, చింత రమేష్‌గౌడ్, దూలం రాజేందర్‌గౌడ్, పరమేశ్వర్‌గౌడ్, రాజుగౌడ్, రజినీకాంత్ గౌడ్, బీమగాని సౌజన్య పాల్గొన్నారు.

ఇంటర్ వర్సిటీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: ఇంటర్ వర్సిటీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎంపికవడం హర్షనీయమని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. కళాశాలలో బీఏ మూడో సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విగ్నేష్, లక్ష్మీప్రణయ్‌లు ఎంపికయ్యారన్నారు. చెన్నైలోని ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వారు పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, పీడీ డాక్టర్ భాస్కర్‌లతో కలిసి అభినందించారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



ఆరాధనోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

వరంగల్ కల్చరల్, మే 18: వరంగల్ భద్రకాళి రోడ్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు శనివారం నేత్రపర్వంగా జరిగాయి. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, దేవాలయం అధ్యక్షుడు మారేడోజు సదానందాచారి, ప్రధాన కార్యదర్శి జల్లపెల్లి పెంటయ్యచారి, సలహాదారులు కొక్కొండ శంకరయ్య, గౌరవ అధ్యక్షుడు రామగిరి సోమ లింగాచారి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సంగెం: సంగెంలో శనివారం మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, నరహరి, నాజలింగం, కిష్టయ్య, వీరాచారి, విజయ్, విజయ్, కుమారస్వామి, సదానందం, రాజేంద్ర ప్రసాద్, శ్రీను, శ్రీధర్, ఓంకార్, మోహన్ పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ పి.ప్రావీణ్య



పరీక్షల ఏర్పాట్లపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 18: ప్రభుత్వం నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌ని సమావేశపు మందిరంలో ఇంటర్, టెన్త్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9న టీపీఎస్సీ ద్వారా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. 17 కేంద్రాల్లో 9,186 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలన్నారు. ప్రతీ కేంద్రం సీసీ కెమెరాల నిఘాలు ఉంటుందని, బయోమెట్రిక్ విధానాన్ని ఈసారి ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అలాగే 24 నుంచి జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, జూన్ 3 నుంచి జరిగే పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షల కోసం 17 కేంద్రాలు, పదవ తరగతి కోసం రెండు కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతోపాటు నిరంతర విద్యుత్ సరఫరాల ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ ఆర్డీవో సిదం దత్తు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాదవరావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, గ్రూప్-1 పరీక్షల జిల్లా సమన్వయకర్త చంద్రమౌళి, విద్యుత్, ఆరోగ్య, తపాల, పోలీసు, టీఎస్ ఆర్టీసీ, పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేపట్టాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాటు చేసి, పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

భూసేకరణ వేగవంతం చేయాలి

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇన్నర్ రింగ్‌రోడ్, నేషనల్ హైవే, రైల్వే, ఇరిగేషన్ ప్రాజెక్టు భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ శ్రీనివాస్, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి, కుడా పీవో అజిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీఎస్ స్థానంలో టీజీ తక్షణమే అమలు

టీఎస్ స్థానంలో టీజీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిందని, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, ఏదైన ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీజీగా వాడాలని కలెక్టర్ కోరారు. 25వ తేదీలోగా అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని పేర్కొన్నారు.

కాయ కడితే.. కార్యం సఫలం..

మహిమాన్వితుడు ఆంజనేయ స్వామి
పూర్ణఫలంతో విద్య, వివాహం, ఆరోగ్యం
కొబ్బరికాయలు కట్టిన వేలాది మంది భక్తులు

వరంగల్ కల్చరల్, మే 18: భక్తుల కోరిన కోర్కెలను తీరుస్తూ.. మహిమాన్వితుడిగా ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు ఆంజనేయుడు. నగరంలోని ములుగురోడ్ ప్రాంతంలోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో కార్యసిద్ధి ఆంజనేయస్వామిగా స్వామీజీ సేవలందుకుంటున్నాడు. కొబ్బరికాయ కడితే.. కార్యం సఫలం.. అవుతుందని భక్తుల విశ్వాసం. 2004లో దత్తపీఠాధిపతులు గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆలయాన్ని ప్రతిష్ఠించారు. విదేశాలకు వీసా స్టాంపింగ్‌లు పడి విద్యనభ్యసించి ఉద్యోగాలు నిర్వహిస్తున్న వేలాది మంది భక్తులు స్వామి సన్నిధిలో పూర్ణఫల దీక్ష (కొబ్బరి బోండం)దీక్షతో సమర్పణ మొక్కును చెల్లించుకుంటున్నారు. పూర్ణఫలం కట్టి వీసాకు వెళ్లగానే స్టాంపింగ్ పడిందంటూ ఎంతోమంది యువత పేర్కొంటోంది.

పూర్ణ ఫల దీక్షా అనగా..

కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి మన మనసులో ఉన్న ఏదేని ఒక కోరికను మొక్కుకొని నెరవేరాలని ఆంజనేయ స్వామికి పూర్ణఫల దీక్ష సమర్పిస్తే 16 రోజుల్లో నెరవేరుతుందని భక్తుల విశ్వాసం. పూర్ణఫలం అనగా కొబ్బరి బోండాన్ని పట్టుకొని 41 ప్రదక్షిణలు స్వామి చుట్టూ తిరిగి కోరికను స్మరిస్తూ ఆలయంలో కట్టాలి. 16 రోజులు రోజు 108 సార్లు



ఆంజనేయ స్వామి సన్నిధిలో పూర్ణఫలాలు కడుతున్న భక్తులు



అలంకరణలో ఆంజనేయ స్వామి

ఆంజనేయ స్వామి మంత్రాన్ని పఠించాలి. 16 రోజుల అనంతరం ఆ పూర్ణ ఫలాన్ని పౌర్ణమి రోజున జరిగే హోమంలో నివేదన చేస్తారు. ఇది పూర్ణఫల దీక్షగా పిలుస్తారు.

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి



వాసవీ రత్న అవార్డులు అందజేస్తున్న గుండా ప్రకాష్‌రావు

వరంగల్ కల్చరల్, మే 18: ఆర్యవైశ్యుల కులదైవం, జగన్మాత, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ చౌరస్తాలోని వాసవీమాత, ములుగురోడ్‌లోని వాసవీ మాత దేవాలయంలో 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. వాసవీ మాత జయంతి సందర్భంగా పెనుగొండ వాసవీ మాత దర్శనానికి వెళ్లి వచ్చిన 1500 మందికి వాసవీ రత్న అవార్డులను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా ప్రకాష్‌రావు అందజేశారు. కార్యక్రమంలో తొనుపునూరి వీరన్న, తాటికొండ సత్యనారాయణ, మల్యాల వీరమల్లయ్య, అంచూరి శ్రీనివాస్, గన్ను సంపత్‌కుమార్, కంభంపాటి రమణయ్య, గాదె వాసుదేవ్, బోనగిరి రాజన్న, లావణ్య, ప్రవీణ, రమాదేవి, శ్రీలత, మంజుల, మౌనిక, పూజ పాల్గొన్నారు.

'మోడల్'ప్రవేశాలకు 31 గడువు

గీసుగొండ, మే 18: మండలంలోని వంచనగిరిలోని మోడల్ కళాశాలలో ఇంటర్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు ఈనెల 31 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి జీపీఏ మెరిట్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ఎంపిక చేయబడుతుందని వివరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే 100మంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుందని చెప్పారు. ఇంటర్ అనంతరం నిర్వహించే ఐఐటీ, నీట్ లాంటి పోటీ పరీక్షలను దృష్టితో పెట్టుకొని ఇంటర్ విద్యార్థులకు బోధన ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



ఏనుమాముల మార్కెట్ స్ట్రాంగ్ రూంల వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, మే 18: ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా శనివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి వివరాలను అధికారులను కలెక్టర్ ప్రావీణ్య అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్ రోడ్డులో వాసవిమాతా శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఆర్యవైశ్యులు

ఘనంగా కన్యకాపరమేశ్వరి శోభాయాత్ర

గిర్మాజీపేట: శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి ఉత్సవంలో భాగంగా శనివారం రాత్రి నగరంలో వాసవిమాతా శోభాయాత్ర కన్నులపండువగా జరిగింది. ఆర్యవైశ్య మిత్ర బృందం నాయకులు దుబ్బా శ్రీనివాస్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, దాచేపల్లి సీతారాం ఆధ్వర్యంలో శోభాయాత్రను వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్డులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆర్యవైశ్య ప్రముఖులు గట్టు మహేష్‌బాబు ప్రారంభించారు. ఎల్లమ్మ దేవాలయం నుంచి మొదలైన శోభాయాత్ర వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం జంక్షన్, వరంగల్ చౌరస్తా, ఇంతేజార్ గంజ్ పోలీసుస్టేషన్ల మీదుగా రామన్నపేటలోని వాసవిమాతా దేవాలయానికి చేరుకుంది.

డంపర్‌బిన్‌లు, కాంపాక్ట్ బిన్‌లు శుభ్రం చేయాలి

మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



బాలసముద్రంలో డిసిల్టింగ్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, మే 18: నగరంలో డంపర్ బిన్‌లు, కాంపాక్ట్ బిన్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డ్రైనేజీలు, ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ప్రతీరోజు డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. అధికారులు పారిశుధ్య సిబ్బందిని సమన్వయం చేసుకుని పనులు చేయించాలన్నారు. అంతేకాకుండా పారిశుధ్య సిబ్బంది హాజరుపట్టికను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అధికారులు లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పారిశుధ్య సమస్యలపై ఎస్ఐలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వారి పనితీరుపై డ్రాఫ్ట్ తయారు చేయాలని సీఎంహెచ్‌వో రాజేశ్‌ను ఆదేశించారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా, లిఫ్టింగ్ చార్జిలు వసూలు చేయాలన్నారు. సమావేశంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, భాస్కర్, నరేందర్ పాల్గొన్నారు.

పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయండి

నగరంలోని 66 డివిజన్‌ల పరిధిలో నాలాల్లో పేరుకుపోయిన పూడికతీత పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కమిషనర్ తానాజీ వాకడే అధికారులకు సూచించారు. శనివారం వరంగల్ నగరంలోని పలుప్రాంతాల్లో డిసిల్టింగ్ పనులను సిబ్బంతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కేడీసీ, జ్యూపార్క్, నందిహిల్స్ జూలైవాడ, కాజీపేట, రాంనగర్, అంబేద్కర్‌భవన్, గుండ్లసింగారం ప్రాంతాల్లో డిసిల్టింగ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, శ్రీకాంత్, ఏఈలు హరికుమార్ పాల్గొన్నారు.

11 తులాల బంగారం చోరీ

హసన్‌పర్తి, మే 18: ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఇంట్లో దొంగలు చొరబడి బంగారు నగలు, వెండి, డబ్బును దోచుకెళ్లిన సంఘటన హసన్‌పర్తిలోని నల్లగట్టుగుట్ట ఎదురుగా గల శివసాయికాలనీలో జరిగింది. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌పర్తి శివసాయి కాలనీకి చెందిన మహ్మద్ ఖురేషి ప్రైవేటు ఉద్యోగి. శుక్రవారం రాత్రి ఖురేషి కుటుంబసభ్యులు భోజనం ముగించుకుని రాత్రి 11 గంటలకు నిద్రించారు. వీళ్ల శనివారం ఉదయం లేచి చూసేసరికి ఇంటి ప్రధాన ద్వారం తలుపులు తెరుచుకుని ఉన్నాయి. బెడ్‌రూంలోని బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న 5 తులాల నల్లపూసల గొలుసు, 2 తులాల రెండు ఉంగరాలు, 1 తులం చెవి బుట్టాలు, 3 తులాల చెవి కమ్మలు, అరతులం చెవి పువ్వులు, అర తులం మాటీలు, 2 తులాల వెండి కాళ్ల మట్టెలు, 48 తులాల వెండి కాళ్ల పట్టీలు, 2 మొబైల్ స్మార్ట్ ఫోన్లు, రూ.16 వేలు నగదు దోచుకెళ్లారు. దొంగిలించబడిన సొత్తు విలువ రూ.3.9లక్షలు ఉంటుందన్నారు. బాధితుడు ఖురేషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి

వరంగల్ స్పోర్ట్స్, మే 18: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాణించిన వర్తమాన, సీనియర్స్ (మాస్టర్స్) క్రీడాకారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదుకుని ప్రోత్సహించాలని అంతర్జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు పోగుల అశోక్ ఒక ప్రకటనలో కోరారు. అంతర్జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో దేశం తరపున పాల్గొని దేశానికి, రాష్ట్రానికి పలు పతకాలు సాధించిన తనలాంటి సీనియర్ క్రీడాకారులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్, జూనియర్స్ క్రీడాకారులతో కలిసి హనుమకొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామని వెల్లడించారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

ఖిలావరంగల్,మే 18:కార్పొరేట్ విద్యాసంస్థలకు, ప్రభుత్వ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఎఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ల శరత్ తీవ్రంగా విమర్శించారు. శనివారం శివనగర్‌లోని తమ్మెరభవన్‌లో వరంగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మోటం శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఖిలావరంగల్ మండల కమిటీ నాయకులు సంతోష్, అభిరామ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

రామ సురేందర్‌కు నివాళి



శివనగర్‌లో మాట్లాడుతున్న చింతమల్ల రంగయ్య

సంగెం, మే 18 : జక్కులొద్ది గ్రామ పరిధిలోని రామ సురేందర్ నగర్‌లో శనివారం ఉద్యమ నాయకుడు రామ సురేందర్ 24వ వర్ధంతిని నిర్వహించారు. సురేందర్‌నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయ సందీప్, ఉపాధ్యక్షుడు గజ్జ చందు ఆధ్వర్యంలో సురేందర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు ఆయన సేవలను కొనియాడారు.

● ఖిలావరంగల్: పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి రామసహాయం సురేందర్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. శనివారం శివనగర్ ఏసీరెడ్డినగర్‌లోని కార్యాలయంలో ఆవుల ఉదయ్ అధ్యక్షతన సురేందర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, నాయకులు వలదాసు దుర్గయ్య, భవాని, లక్కి, రాధ, సదానందం, అనసూయ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి



మృతి చెందిన కాడెద్దు వద్ద రోదిస్తున్న బాధితులు

సంగెం, మే 18 : సంగెం మండలం బైర్కజీ నాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సపవత్ తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్‌కు చెందిన కాడెద్దు శనివారం విద్యుత్తు షాక్ తగిలి మృతి చెందింది. కాడెద్దు మృతి విషయం తెలియగానే కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని రోదించారు. ఎద్దు విలువ రూ.50 వేలు ఉంటుందని బాధితుడు రమేష్ వాపోయాడు.

నవజాత శిశువు మృతి

● వైద్యుల నిర్లక్ష్యమేనంటూ పోలీసులకు ఫిర్యాదు ● వర్ధన్నపేట ప్రభుత్వాస్పత్రిలో ఘటన
●బాధిత కుటుంబానిది మహబూబాబాద్ జిల్లా గుండెపుడి



వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో నవజాత శిశువుకు జన్మనిచ్చిన తల్లి శ్రీజ

వర్ధన్నపేట రూరల్, మే 18 : వర్ధన్నపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యంతో నవజాత శిశువు మృతిచెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన కసిరెడ్డి నరేష్‌రెడ్డి, బేబి(శ్రీజ)లకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మొదట కుమారుడు కలగగా, రెండోసారి గర్భవతి కాగా డెలివరీ నిమిత్తం ఈనెల 16న వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. గతంలో రెండుసార్లు చెకప్ కోసం తీసుకు రాగా తల్లి, కడుపులో బిడ్డ క్షేమంగానే ఉన్నారని వైద్యులు నిర్ధారించారు. నొప్పులు (తొమ్మిది నెలలు)వస్తున్న నేపథ్యంలో ఆస్పత్రిలో అడ్మిట్ చేయాలని చెప్పడంతో, వైద్యుల సూచనల మేరకు ఆస్పత్రిలోనే ఉన్నారు. మరుసటి రోజు 17న మధ్యాహ్నం సమయంలో విపరీతంగా నొప్పులు రావడంతో డ్యూటీలో ఉన్న గైనకాలజిస్టు డాక్టర్ మానసరెడ్డిని ఆపరేషన్ చేయాలని ప్రాథేయపడ్డారు. కానీ, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి ఆస్పత్రి నుంచి వెళ్లిపోయింది. దీంతో స్టాఫ్ నర్సు సునీత, ఏఎన్ఎం సుభద్రలు నొప్పులతో బాధపడుతున్న బేబి(శ్రీజ)ను ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి నార్మల్ డెలివరీ చేశారు.

డెలివరీ చేసిన అనంతరం మగ శిశువు జన్మించాడని చెప్పి, కుటుంబ సభ్యులకు చెప్పకుండానే వేరే అంబులెన్సులో సీరియస్‌గా ఉందంటూ సిబ్బంది వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నవజాత శిశువు మృతిచెందినట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యురాలు మానసరెడ్డి, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందాడని, వారిపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి నరేష్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.




మృతిచెందిన నవజాత శిశువు

శిథిలావస్థలో దేశాయిపేట బ్రిడ్జి

● బ్రిడ్జిపై గుంతలు, సలాకులు తేలిన రోడ్లు ● కూలిపోతున్న బ్రిడ్జి సైడ్ రేయిలింగ్ ● జంకుతున్న ప్రయాణికులు ● పట్టించుకోని పాలకులు, అధికారులు

పోచమ్మమైదాన్, మే18: నగర కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కాకతీయ కెనాల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. పాలకులు, ప్రభుత్వాలు మారినా బ్రిడ్జి కనీస మరమ్మతుకు నోచుకోలేదు. ఏళ్ల నుంచి ప్రయాణం ప్రమాదకరంగా మారినా పట్టించుకునే నాథుడే లేడు. రాత్రివేళల్లో గొయ్యిలు కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు రేయిలింగ్ కూడా ప్రమాదపు అంచుకు చేరింది. గ్రేటర్ వరంగల్ నగరంలోని దేశాయిపేట బ్రిడ్జి (వంతెన) శిథిలావస్థకు చేరి, సలాకులు తేలి, పిల్లర్లు విరిగి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందో తెయని పరిస్థితిలో వాహనదారులు దీనిపై ప్రయాణించాలంటేనే జంకుతున్నారు. దేశాయిపేట మీదుగా పైడిపెల్లికి వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి రాకవడంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.



సైడ్ రేయిలింగ్‌లు కూలిపోతున్న బ్రిడ్జి



శిథిలావస్థకు చేరి, గుంతలతో సలాకులు తేలిన దేశాయిపేట బ్రిడ్జి

పట్టించుకోని పాలకులు

దేశాయిపేటలోని కాకతీయ కెనాల్‌పై సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు దాని బాగోగులు చూసేవారే కరువయ్యారు. క్రమక్రమంగా అది శిథిలమవుతూ వస్తోంది. పెచ్చులూడినా, బ్రిడ్జిపైయ రోడ్డు గుంతలు పడినా, తారు పూర్తిగా తొలగిపోయినా అధికారులు కనీసం మరమ్మతులు చేయడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. దేశాయిపేట మీదుగా పైడిపెల్లి, ఆరెపల్లి నేషనల్ హైవేకు అనుసంధానం కావడంతో నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. ఆటోనగర్ ప్రాంతం సమీపంలో ఉండటంతో భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. చిన్నపాటి వర్షం పడిన గుంతలలో నీరు నిలిచి బ్రిడ్జి కనబడని పరిస్థితి నెలకొంది. అంతేకాక బ్రిడ్జి సైడు లు పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరి కూలిపోతున్నాయి. కొంచెం తేడా వచ్చిన కాకతీయ కెనాల్‌లో పడిపోవా ల్సిందే.



వరంగల్ రూరల్

ఆదమరిస్తే అంతే సంగతి..!



జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత

వర్ధన్నపేట రూరల్, మే 18 : వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదాలకుగురయ్యే అవకాశాలు ఉన్నాయి. శనివారం మండలంలోని కట్ర్యాలలో జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత కారణంగా భారీ ప్రమాదం తప్పింది. వరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న రెండు లారీలు వేరు వేరు సమయాల్లో గుంతలో పడగా లారీ టైర్లు పేలిపోయా యి. దీంతో భారీ శబ్దంతో స్థానికులు భయాందోళనకు గుర య్యారు. డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే బ్రేకులు వేయగా ఎలాంటి ప్రమాదం జరగలేదు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు రహదారి నిర్వహణను గాలికి వదిలేయడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో గుంత కనిపించక అందులో పడిపోయే ప్రమాదం ఉందని చెపుతున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయం

• కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి స్వర్ణ

వర్ధన్నపేట రూరల్, మే 18 : వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యమని, గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లందలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లన్న తెలంగాణ భాషను, యాసను జనాల్లోకి తీసుకెళ్లి, ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారన్నారు.గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టభద్రుల ఓటర్లు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా తెలంగాణ సమాజానికి దగ్గరైన తీన్మార్ మల్లన్న చట్ట సభల్లోకి వెళితే మండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తాడని గుర్తుచేశారు. సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం ఇన్‌చార్జి గుండెబోయిన స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అఫ్సర్, గుజ్జ రవీందర్‌రెడ్డి, చిదురాల కుమారస్వామి, నరుకుడు వెంకటయ్య, బంగారు సదానందం, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, కొండేటి మహేందర్, ఎండీ అన్వర్, శివ తదితరులు పాల్గొన్నారు.

తూములు లీకేజీతో వృథాగా పోతున్న సాగునీరు



సంగెం కాలువలో వృథాగా పోతున్న సాగునీరు

ఖానాపురం, మే 18 : పాకాల సరస్సు ప్రధాన తూముల షెటర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో సరస్సులోని నీరుఏటా వృథాగా పోతుంది. పాకాల సరస్సు ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం యాసంగి పంటకాలం ముగియడంతో పాకాలలో సంగెం తూము, తుంగబంధం తూముల షెటర్లను మునివేశారు. ప్రస్తుతం పాకాల సరస్సులో 16.3 అడుగుల నీటి మట్టం ఉంది. దీంతో సంగెం తూము నుంచి లీకేజీ రూపంలో వస్తున్న నీరు పంట కాలువల్లో ప్రవహించి వృథాగాపోతుంది. ఏటా పంటకాలం పూర్తయిన తరువాత సంగెం కాలువ నుంచి లీకేజీ రూపంలో సాగునీరు వృథాగా పోతుండటంతో అడ్డుకట్టపోసి లీకేజీనీటిని కొంతమేర అరికట్టేవారు. ఈసారి కాలువకు అడ్డుకట్ట పోయకపోవడంతో సాగునీరు వృథాగా కాలువల్లో పారుతుంది. దీంతో పొలాల్లోని ధాన్యం, గడ్డిని తరలించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. తూములకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

పగిలిన మిషన్ భగీరథ పైపులైన్



పైపులైన్ పగిలి ఎగిసిన పడుతున్న నీరు

ఖానాపురం, మే 18: మండల కేంద్రం శివారులోని పాకాలవాగు పాత బ్రిడ్జి సమీపంలో శనివారం మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ పగలడం తో తాగునీరు లీకేజీ రూపంలో ఎగి సిపడి ఫౌంటేన్‌ను తలపించింది. సమాచారం అందుకున్న మిషన్ భగీ రథ అధికారులు నీటి సరఫరాను నిలిపివేసి పైపులైన్‌కుమరమ్మతులు చేపట్టారు. మరమ్మతుల అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించారు. పైపులైన్ మరమత్తు పనులను మిషన్‌భగీరథ సీఈ లలిత, ఈఈ సురేందర్, డీఈఈ స్వామిదాస్ పరి శీలించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని, పైపులైన్ సమస్యలు తలెత్తితే వెంటనే సమస్యను పరిష్కరించి అంతరాయం లేకుండా తాగునీటిని అందించాలని, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

కన్నులపండువగా గరుడహోమం



గరుడపటంకు పూజలు చేస్తున్న అర్చకులు

నర్సంపేట, మే 18 : నర్సంపేట మునిసిపాలిటి పరిధిలోని ద్వారకపేటలోగల వేణుగోపాల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గందం నరేందర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం గరు డహోమ పూజలను ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరచార్యులు ఘనంగా నిర్వహించారు. గందం వీరభద్రయ్యలక్ష్మి, గందం భిక్షపతి,హేమలత, గాండ్లోజు రాజమౌళి,సుభద్ర, తాటికొండకిరణ్,లావణ్య, శింగిరికొండరామ్‌రాజ్,అరుణ, మోతె నరేందర్‌రెడ్డి,నీరజ, బోనాల భిక్షపతి,రజిత, మోతెభూపాల్‌రెడ్డి,సవిత, మోతె ఇంద్రసేనారెడ్డి,హైమావతి, పాపనిశ్రీనివాస్,అమల దంపతులు హోమపూజలో పాల్గొన్నారు. సంతాన ప్రాప్తికోసం కొందరు మహిళలు గరుడపటం వద్ద పూజలు చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరచార్యులతో పాటు పూజారులు ఈరుట్ల గోపాలచార్యులు, కొండపాక నారాయణ చార్యులు, కొండపాక శ్రీనివాస చార్యులు, వెంకటరమణాచార్యులు, మడింగంటి గిరిదరచార్యులు, శ్రీరామ్ ప్రణవ్, ఆరుట్ల రాజాచార్యులు, ఆరుట్ల పురుషోత్తమ చార్యులు పాల్గొని వేదమంత్రాలు చదివారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గందం నరేందర్, బూరుగు సాంబయ్యగౌడ్, మోతెనరేందర్‌రెడ్డి, గాండ్లోజు భాస్కరచారి, సురేశ్‌రెడ్డి, పాపనివేణు, వెంకటేశ్వరుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తొర్రూరు నుంచి పర్వతగిరి మీదుగా వరంగల్‌కు బస్సు నడిపించాలి

పర్వతగిరి, మే 18 : తొర్రూరు నుంచి పర్వతగిరి మీదుగా వరంగల్‌కు బస్సును నడిపించాలని మండలంలోని జమాల్‌పురం, తురుకల సోమారం గ్రామస్థులు కోరారు. శనివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఉదయం 8గంటల తరువాత, సాయంత్రం ఆరు గంటల తరువాత వయా గవిచర్ల, సోమారం మీదుగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తొర్రూరు డిపో మేనేజర్ స్పందించి బస్సును నడిపించే విధంగా కృషి చేయాలని కోరారు.

నకిలీ విత్తనాలతో జాగ్రత్త!

ప్రకటనలు చూసి మోసపోవద్దంటున్న నిపుణులు

బిల్లులను భద్రంగా దాచుకోవాలంటున్న అధికారులు

ఎరువుల వాడకంలోను సూచనలు పాటించాలి

రాయపర్తి, మే 18 :ఆరుగాలం శ్రమించినా ఫలితం దక్కాలంటే అన్నదాత ఆదినుంచే అప్రమత్తంగా ఉండాలి. దుక్కి దున్నింది మొదలు పంట చేతికొచ్చే వరకుసాగుకు సంబంధించిన అన్ని జాగ్రత్తలుపాటించాలి. ప్రస్తుత సీజన్‌లో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండరాదని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. నకిలీవిత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొని మోసపోవద్దని అధికారులు పలు సూచనలు చేస్తున్నారు.

విత్తనాలు కొనే ముందు...

పంటవేసే రైతుకు తప్పనిసరిగా విత్తనాల ఎంపిక ఎంతో ముఖ్యమైన అంశం. వ్యవసాయ శాఖ లైసెన్సు పొందిన డీలర్ నుంచి మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలుచేయాలి. సరిగ్గా సీల్‌చేసి ఉన్న బస్తాలను ధృవీ కరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటినే ఎంపిక చేసుకోవాలి. బస్తా, ప్యాకెట్ పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతో పాటు నంబరు, విత్తన రకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రశీదుపొందాలి. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు విత్తన సంస్థలు పెద్ద ఎత్తున చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయరాదు. విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవడం మంచిది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలు ఉంటే వాటినే తీసుకోవడం ఉత్తమం. ఎరువులను కూడా లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే కొనుగోలుచేయాలి. రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించి సరైన బిల్లులుపొందాలి. డీలర్ బుక్‌లో రైతు విధిగా సంతకంచేయాలి. మిషన్ కుట్టు ఉన్న ఎరువుల బస్తాలు మాత్రమే కొనాలి. సీసంతో సీల్ ఉందో లేదో నిశితంగా పరిశీలించి చూడాలి. బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉండాలి. కొనుగోలు చేసిన ఎరువుల విషయంలో అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.



రాయపర్తిలో ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న అధికారులు (ఫైల్)

పురుగుల మందులు...

చీడపీడల నివారణకు వాడే క్రిమిసంహారక మందుల విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వ్యవసాయ శాఖ సూచించే మందులను మాత్రమే కొనాలి. లైసెన్సులేని దుకాణాల నుంచి కొనరాదు. అవసరానికి మించికొని నిల్వచేసుకుంటే మందులు చెడిపోతాయి. లేబుల్ లేని మందు సీసా, ప్యాకెట్, డబ్బాలను కొనరాదు. లేబుల్ మీద ప్రకటించిన మందు పేరు, మందు శాతం, పరిమాణం, విష ప్రభావం తెలిపే గుర్తులు, వాడకంలో సూచనలు, జాగ్రత్తలు, విరుగుడు మందులు, బ్యాచ్ నంబర్, వాడాల్సిన గడువు, తయారు చేసిన సంస్థ పేరు, రిజిస్ట్రేషన్ విషయాలు పరిశీలించాలి. అన్ని వివరాలతో కూడిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి.

అప్రమత్తంగా ఉండాలి...

వీరభద్రం, ఏవో, రాయపర్తి



విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విత్తనాల ఖాళీ ప్యాకెట్లు, సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచిఉంచాలి. సరిగా మొలకెత్తకపోవడం, పంట దిగుబడి రాకపోవడం లాంటి సమస్యలు వస్తే కంపెనీల నుంచి పరిహారం పొందవచ్చు. రైతులు కొనుగులు చేసిన ఎరువుల విషయంలో అనుమానం వస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



పరీక్షల ఏర్పాట్లపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 18 : ప్రభుత్వం నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌ని సమావేశపు మందిరంలో ఇంటర్, టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9న టీపీఎస్సీ ద్వారా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. 17 కేంద్రాల్లో 9,186 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెంటల్‌అభ్యర్థులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలన్నారు. ప్రతీ కేంద్రం సీసీ కెమెరాల నిఘాలు ఉంటుందని, బయోమెట్రిక్ విధానాన్ని ఈసారి ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అలాగే 24 నుంచి జరిగే ఇంటర్ అడ్వాన్స్‌సప్లమెంటరీ పరీక్షలు, జూన్ 3నుంచి జరిగే పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షల కోసం 17 కేంద్రాలు, పదవ తరగతి కోసం రెండు కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షల కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించడంతోపాటు నిరంతర విద్యుత్ సరఫరాల ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ ఆర్డీవో సిదం దత్తు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, గ్రూప్-1 పరీక్షల జిల్లా సమన్వయకర్త చంద్రమౌళి, విద్యుత్, ఆరోగ్య, తపాల, పోలీసు, టీఎస్ ఆర్టీసీ, పాల్గొన్నారు.

• **భూసేకరణ వేగవంతం చేయాలి**

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇన్నర్ రింగ్‌రోడ్, నేషనల్ హైవే, రైల్వే, ఇరిగేషన్ ప్రాజెక్టు భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి, కుడా పీవో అజిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

• **టీఎస్ స్థానంలో టీజీ అమలు**

టీఎస్ స్థానంలో టీజీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీచేసిందని, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఏదైన ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీజీగా వాడాలని కలెక్టర్ కోరారు. 25వ తేదీలోగా అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలు

చెన్నారావుపేట, మే 18 : రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలైన సం ఘటన మండలంలోని కోనాపురం శివారులో శనివారం జరిగింది. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన గుగులోతు రమేశ్ ఉప్పరపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయానికి బైక్ పై వెళుతుండగా, కోనాపురం శివారులో వెనుక నుంచి మరో బైక్ ఢీకొట్టగా రమేశ్‌కు తీవ్రగాయలయ్యాయి. స్థానికులు రమేశ్‌ను వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి పంపగా, చికిత్స పొందుతున్నాడు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



మృతిచెందిన వసంత

పర్వతగిరి, మే 18 : ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అన్నారంషరీఫ్‌లో శనివారం జరిగింది. ఎస్సై గుగులోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మల్లం శ్రీకాంత్‌కు రాయపర్తి మండలంలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన గూబ ఎల్లయ్య కూతురు వసంత(22)తో ఏడాది క్రితం వివాహమైంది. శ్రీకాంత్‌కు వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం ఉండడంతో తరచూ వసంతను వేధించేవాడు. దీనికి శ్రీకాంత్ తల్లి కోమల, మేనమామ అంబటి కుమార్‌లు సైతం సపోర్ట్ చేసేవారు. గొడవలు తీవ్రమవడంతో శనివారం ఇంట్లోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి



వాసు (ఫైల్)

వర్ధన్నపేట రూరల్, మే 18 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని డీసీ తండా శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... వర్ధన్నపేట పట్టణంలోని డీసీతండాకు చెందిన ఆంగోతు రవి సుకునిలకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారు డు ఆంగోతు వాసు(22) తన సొంత ట్రాక్టర్‌ను వ్యవసాయ క్షేత్రం నుంచి తీసుకుని వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాద వశాత్తు బోల్తా పడ డంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వ్యవసాయ పనుల నిమిత్తం వాసు ఈనెల 17న ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడని, ఇంతలోనే ఇలా అవడంపై తండా వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

రాయపర్తి, మే 18 : ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బుర్ర కవిత అన్నారు. శనివారం మండలంలోని తిర్మలాయపెల్లిలో కస్తూర్బాలో ఎంపీసీ, బైపీసీ ఇంగ్లీష్ మీడియం కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయని ఇంటింటి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యతోపాటు వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శైలజ, స్రవంతి, శ్రావణి, రజిని పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

వర్ధన్నపేట రూరల్, మే 18 : వరంగల్ ప్రాంతానికి చెందిన సౌరం హర్షవర్ధన్ గత ఫిబ్రవరి నెలలో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తన రూ. 40 వేల శాంసంగ్ ఫోన్ పోగొట్టుకోగా, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫోన్ ట్రేజ్ చేసి శనివారం పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితుడికి వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అందించారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి



గిర్నిబావిలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్

దుగ్గొండి, మే 18 : వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల కోసం ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ బలపరచిన ఏనుగు రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మండలంలోని గిర్నిబావిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ శానబోయిన రాజ్‌కుమార్, గుండెకారి రంగారావు, అంబీరు రమేశ్, పొగాకు బాలకృష్ణ, బొంత సాయికుమార్, రమేశ్, చాంద్‌పాషా, శ్రీకాంత్, శంకర్, మోహన్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

• నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన విద్యావంతులు నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని నెక్కొండ ఎంపీపీ జాటోతు రమేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు కొమ్ము రమేశ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం నెక్కొండలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన చేపట్టిన అభివృద్ధి పనులతో గ్రామాల్లో పార్టీకి రేట్టింపు ఆదరణ లభిస్తుందన్నారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు ఏనుగుల రాకేష్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కోనిజేటి బిక్షపతి, నాయకులు బొల్లబోయిన వీరస్వామి, దొనికన సారంగపాణి, పోడిశెట్టి సత్యం, వాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామి నాగరాజుకు అయ్యప్ప ఉత్తమ గురు పురస్కారం



ఉత్తమ గురు పురస్కారాన్ని అందుకుంటున్న నాగరాజు

నర్సంపేట టౌన్, మే 18 : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి బొట్ల నాగరాజుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ వ్యాప్త అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో ప్రతీఏటా అయ్యప్ప స్వామి ధర్మ ప్రచారం, పూజ కార్యక్రమాల్లో పాల్గొనే గురుస్వాములకు ఉత్తమ గురుస్వామి పురస్కారం అందచేస్తున్నారు. ఇందులో భాగంగా నర్సంపేట మండలం భాంజిపేటకు చెందిన గురుస్వామి నాగరాజుకు 2022-23 సంవత్సరానికి గాను గురుస్వామి అవార్డు ఎంపిక చేశారు. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన ఉత్తమ గురు పురస్కార్ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమలరావు చేతులమీదుగా నాగరాజు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నర్సంపేటలో నాగరాజు మాట్లాడుతూ గత 33ఏళ్లుగా అయ్యప్పస్వామి దీక్ష తీసుకొని అనేక రకాల పూజ కార్యక్రమాలు చేశానని, దీక్షలో భాగంగా 2007 లో గురు ఉపదేశం పొంది 2010లో నర్సంపేట అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్టు చైర్మన్, దివంగత శింగిరికొండ రామాంజనేయులుగుప్త, గురుస్వాములు వెంకటేష్‌శర్మ, పురుషోత్తమచార్యులు, పద్మనాభన్‌నంబూద్రిల సహకారంతో నారికేళ గురుస్వామిగా యాత్ర చేపట్టానన్నారు. నాగరాజుకు అవార్డు రావడంపట్ల అయ్య ప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అర్చకుడు దేవేశ్ మిశ్రా, ఆలయ ఇన్‌చార్జి రాము హర్షం వ్యక్తం చేశారు.

వాసవిమాతకు వైభవంగా పూజలు



వాసవిమాత పూజల్లో పాల్గొన్న భక్తులు

నర్సంపేట టౌన్, మే 18 : నర్సంపేట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీమాత జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి వైభవంగా పూజలు నిర్వహించారు. ఉదయం అష్టోత్తర ఘట గోక్షీర, పవిత నదీజలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని అలంకరణ చేసి వాసవి హోమం, సాయంత్రం లలిత సహస్రనామ పారాయ ణం, కుంకుమ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, సుమన్, శ్రీనివాస్, విజయ, రవీందర్, కృష్ణమూర్తి, రజని పాల్గొన్నారు.

• నెక్కొండ: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన వాసవి మాత జయంతి వేడుకలను శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఎంతో ఘనంగా జరిపారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీవాసవి మాతదేవిమూలవిరాటుకు పంచామృతాలతో అభిషేకాలను జరిపిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలను భక్తులు జరిపారు. ఆలయ అర్చకుడు బీవీఎస్ శాస్త్రి పూజా కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, గొరంటల వెంకటనారాయణ, తాటిపల్లి శివకుమార్, కొమురవెల్లి సతీష్, నరేష్, బొల్లం పూర్ణచందర్, అశోక్, వాసవిమహిళ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతి

వైద్యుల నిర్లక్ష్యమేనంటూ పోలీసులకు ఫిర్యాదు

వర్ధన్నపేట ప్రభుత్వాస్పత్రిలో ఘటన

బాధిత కుటుంబానిది మహబూబాబాద్ జిల్లా గుండెపుడి

వర్ధన్నపేట రూరల్, మే 18 : వర్ధన్నపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యంతో నవజాత శిశువు మృతిచెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన కసిరెడ్డి నరేష్‌రెడ్డి, బేబి(శ్రీజ)లకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మొదట కుమారుడు కలగగా, రెండోసారి గర్భవతి కాగా డెలివరీ నిమిత్తం ఈనెల 16న వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. గతంలో రెండుసార్లు చెకప్ కోసం తీసుకు రాగా తల్లి, కడుపులో బిడ్డ క్షేమంగానే ఉన్నారని వైద్యులు నిర్ధారించారు. నొప్పులు (తొమ్మిది నెలలు)వస్తున్న నేపథ్యంలో ఆస్పత్రిలో అడ్మిట్ చేయాలని చెప్పడంతో, వైద్యుల సూచనల మేరకు ఆస్పత్రిలోనే ఉన్నారు. మరుసటి రోజు 17న మధ్యాహ్నం సమయంలో విపరీతంగా నొప్పులు రావడంతో డ్యూటీలో ఉన్న గైనకాలజిస్టు డాక్టర్ మానసరెడ్డిని ఆపరేషన్ చేయాలని ప్రాథేయపడ్డారు. కానీ, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి ఆస్పత్రి నుంచి వెళ్లిపోయింది. దీంతో స్టాఫ్ నర్సు సునీత, ఏఎన్ఎం సుభద్రలు నొప్పులతో బాధపడుతున్న బేబి(శ్రీజ)ను ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి నార్మల్ డెలివరీ చేశారు. డెలివరీ చేసిన అనంతరం మగ శిశువు జన్మించాడని చెప్పి, కుటుంబ సభ్యులకు చెప్పకుండానే వేరే అంబులెన్సులో సీరియస్‌గా ఉందంటూ సిబ్బంది వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నవజాత శిశువు మృతిచెందినట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యురాలు మానసరెడ్డి, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందాడని, వారిపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి నరేష్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.



మృతిచెందిన నవజాత శిశువు



నవజాత శిశువుకు జన్మనిచ్చిన శ్రీజ

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత

• రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 18 : ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా శనివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి వివరాలను అధికారులను కలెక్టర్ ప్రావీణ్య అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

'మోడల్'ప్రవేశాలకు 31తుది గడువు

గీసుగొండ, మే 18 : మండలంలోని వంచనగిరిలోని మోడల్ కళాశాలలో ఇంటర్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు ఈనెల 31 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి జీపీఏ మెరిట్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ఎంపిక చేయబడుతుందని వివరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే 100మంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుందని చెప్పారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఖానాపురం, మే 18: వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. శనివారం మండలంలోని మనుబోతులగడ్డ, బండ మీదిమామిడితండాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఒక్క బస్తాకు 40కేజీల 700గ్రాములు ధాన్యాన్ని మాత్రమే తూకం వేయాల్సి ఉండగా మిల్లర్లతో కుమ్మక్కయిన కాంగ్రెస్ నాయకులు, అధికారులు 42కేజీలు తూకం పెట్టిస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. 1010ధాన్యాన్ని సాధారణ రకం కింద కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం రైతులను మోసం చేసినట్లేనని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి 20రోజులైన కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులను నిలువుగా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య సొసైటీ డైరెక్టర్ ఆబోతు రాజు, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు తేజావత్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.